I. కింది పేరాని చదవండి.

"వెయ్యి రూపాలిస్తావా? ఈ చెట్టు నీడ నీదయిపోతుంది" అని పాపయ్య అన్నాడు. "అమ్మో! వెయ్యి రూపాయలే! చాలా ఎక్కువ" అని శివయ్య అన్నాడు. "నీడంటే మాటలా? ఎంతచల్లగా, హాయిగా ఉంటదో చూసినవా మరి! వెయ్యి రూపాలిస్తే నీడ నీదైతది. లేకుంటే లేదు. ఎంతమంది ఉన్నారో ఈ నీడను కొనుటకు" అని పిసినారి పాపయ్య అన్నాడు.

సరేనని శివయ్య వెయ్యి రూపాయిలు తీసి ముసలాయనకు ఇచ్చాడు. నవ్వుతూ వెళ్ళి చెట్టు నీడలో పండుకున్నాడు.

"చెట్టు నీడను కొనుక్కునే తెలివితక్కువ వాడు కూడా ఒకడుంటడా?" అని తన అదృష్టానికి తానే మురిసిపోతూ ఇంట్లోకి పోయాడు పాపయ్య.

**కింది పదాలను జరుపుతూ, ఇచ్చిన ఖాళీలలో నింపండి.**

**తెలివి తక్కువ** **చెట్టు నీడలో** **వెయ్యి రూపాయలే!** **పాపయ్య**

**నీడ నీదైతది**

1. అమ్మో! __________ చాలా ఎక్కువ.
2. వెయ్యి రూపాయిలిస్తే __________.
3. నవ్వుతూ వెళ్ళి __________ పండుకున్నాడు.
4. చెట్టు నీడను కొనుక్కునే.......................వాడు కూడా ఒకడుంటడా ?
5. తన అదృష్టానికి తానే మురిసిపోతూ ఇంట్లోకి పోయాడు.......................

పిల్లలూ...10/10 వచ్చాక మీ నోట్ బుక్ లో రాసుకోండి.